క్లుప్తంగా

గెస్ట్ లెక్చరర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

గార్ల: గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న ఇంగ్లిష్ సబ్జెక్ బోధించేందుకు గెస్ట్ లెక్చరర్ పోస్టుకు ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 14 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ నర్సమ్మ శుక్రవారం తెలిపారు. సంబంధిత మాస్టర్ డిగ్రీలో జనరల్, బీసీ కేటగిరీ అభ్యర్థులు 55శాతం, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉండాలని సూచించారు. ఇంగ్లిష్ సబ్జెక్టులో బోధన అనుభవం ఉన్న వారు సర్వీస్ సర్టిఫికెట్లను దరఖాస్తులో జత చేయాలని ఆమె కోరారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 15 వ తేదీన ఉదయం 11 గంటలకు స్థానిక డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు ఉంటాయని పేర్కొన్నారు.

సమాజ సేవలో ముందుండాలి



మహబూబాబాద్ అర్బన్: వైద్యరంగంతోపాటు సమాజానికి తమ వంతు సేవ చేయడంలో ఒకేషనల్ విద్యార్థులు ముందుండాలని శ్రీ చైతన్య ఒకేషనల్ కళాశాల చైర్మన్ చల్లగాలి మోసెస్, ప్రిన్సిపాల్ ఇనపనురి పుల్లారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం శ్రీనివాస్ రెడ్డి, పల్లె తిరుమలేష్, వంకుడోత్ రమేష్, వడ్లకొండ నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

పెద్దవంగర: పదో తరగతి పరీక్షల దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులు ప్రైవేటు పాఠశాల్లో చదువుతున్న విద్యార్థుల కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు.

సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్: పట్టభద్రులకు తపాలా జీవిత బీమా పాలసీలు తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్‌ను కల్పిస్తుందని ఈ పథకంను సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ మహబూబాబాద్ సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షకుడు ఎల్ .సైదానాయక్ కోరారు. స్థానిక ప్రధాన తపాలా శాఖా కార్యాలయంలో శుక్రవారం పాలసీపై అవగాహన కార్యక్రమంతోపాటు తపాలా జీవిత బీమా పాలసీల సంబంధించి కరపత్రాలను పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 10 నుంచి 24వ వరకు ప్రత్యేక మేళాలు గ్రామాలలో పట్టణాలలో నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ పెండ్ర రామచందర్, సీపీసీ బ్రాంచ్ ఇన్‌చార్జ్ కోట సుదార్, సిబ్బంది పాల్గొన్నారు.

పనుల పరిశీలన

మహబూబాబాద్: పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని లేని యెడల బిల్లులు నిలిపి వేస్తామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కాంట్రాక్టర్‌ను హెచ్చరించాడు. అనంతారం రోడ్డులో నిర్మాణం చేస్తున్న మున్సిపల్ భవన పనులను శుక్రవారం చైర్మన్ పరిశీలించాడు.

వైభవంగా పుష్పయాగం



మహబూబాబాద్ రూరల్: మండలంలోని అనంతాద్రి శ్రీ జగన్నాథ వేంకటేశ్వరస్వామివారి అష్టా దశ వార్షిక బ్రహ్మోత్సవాలను గురువారం త్రితో ముగిశాయి. ఇందులో భాగంగా ఆలయ ట్రస్టీ నూకల రామచంద్రారెడ్డి, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో భక్తులు మొదటగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం పఠించారు. పలు రకాల పుష్పాలతో శ్రీ పుష్పయాగం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

మెరుగైన విద్య అందించాలి

చిన్నగూడూరు: విద్యార్థినులకు మెరుగైన విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని స్పెషల్ ఆఫీసర్ విజయ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్యాంసుందర్, ఎంపీఓ యాకయ్య, ఉపాధ్యాయినీలు తదితరులు ఉన్నారు.

శంకుస్థాపన



డోర్నకల్: డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న తెలిపారు. స్థానిక బైపాస్ రోడ్డులో రూ.42లక్షల నిధులతో 800 మీటర్ల బీటీ రెన్యూవల్ పనులకు శుక్రవారం చైర్మన్ వీరన్న శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, వార్డు కౌన్సిలర్ సంధ్యారాణి పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

డోర్నకల్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని డోర్నకల్ మున్సిపాలిటీ కార్యాలయంలో శుక్రవారం చిరుధాన్యాలతో వంటావార్పు పోటీలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ కె.శ్రీనివాసరావు, చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మేనేజర్ ఉదయ్‌కుమార్, తహసీల్దార్ స్వాతిబిందు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల వంటకాలను ఎంపిక చేశారు.

బయ్యారం: చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవటం వలన కలిగే ప్రయోజనాలపై ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవిత, జగ్గితండా ఎంపీటీసీ కుమారి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

కురవి: మండలంలోని మోద్గులగూడెం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా మానుకోట మహిళా శిశు వారోత్సవాల సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుధాన్యాలపై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమణ, కార్యదర్శి రాజు, హెచ్‌ఎంలు శంకర్‌నాయక్, అబ్దుల్లా, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మరిపెడ రూరల్: చిరుధాన్యాలతోనే సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని తాళ్లఊకల్ సర్పంచ్ బొలగాని మన్మద, ఎంపీటీసీ కొంపెల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు. మరిపెడ మండలం తాళ్లఊకల్, అబ్బాయిపాలెం, చిల్లంచర్ల, ఎల్లంపేట, ఉల్లెపల్లి



డోర్నకల్: చిరుధాన్యాలతో చేసిన వంటలను పరిశీలిస్తున్న కమిషనర్

గ్రామ పంచాయతీ పరిధిల్లోని అంగన్‌వాడీ సెక్టార్లలో అంతర్జాతీయ చిరుధాన్యల సంవత్సరం–2023, మహిళ, శిశు మాసోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు జినక మణిఇద్దయ్య, నూర్జహాన్‌సత్తార్, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

గూడూరు: గర్భిణులు, చిన్నారులు చిరుధాన్యాల ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పూనెం యాకయ్య అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో శుక్రవారం చిరుధాన్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.

పెద్దవంగర: పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన రోగనిరోధక శక్తి పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత అన్నారు. మండలంలోని కొరిపల్లిలో శుక్రవారం



పెద్దవంగర: కొరిపల్లిలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్ వైజర్ కవిత



గూడూరు: బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో మాట్లాడుతున్న సర్పంచ్

మానుకోట మహిళ శిశు మాసోత్సవాలు నిర్వహించారు. చిరుధాన్యాలు ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా అనేక పోషక పదార్థాలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ శోభ, ఎంపీటీసీ సబిత, అంగన్‌వాడీ టీచర్లు అండాలు, నసీమా పాల్గొన్నారు.

అభివృద్ధికి అధికారులు సహకరించాలి

● ములుగు ఎమ్మెల్యే సీతక్క

కొత్తగూడ: ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క కోరారు. శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. కొత్తగూడ, గంగారం మండలాల్లో మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేయాలని కోరారు. వేసవికాలం గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులకు సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు పనులను గురించి తెలుసుకున్నారు. పశుసంవర్ధక శాఖ సబ్‌సెంటర్లు, మండల కేంద్రంలో ఆస్పత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు కోసం రాష్ట్ర ఉన్నత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సీతక్క

మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సీతక్క శాలువా కప్పి సన్మానం చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బానోతు విజయరూప్‌సింగ్, జెడ్పీ సీఈఓ రమాదేవి, ఎంపీడీఓ భారతి, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

ఆటో బోల్తా.. ఒకరికి గాయాలు

డోర్నకల్: బెల్టుషాపులకు మద్యం బాటిళ్లను సరఫరా చేసేందుకు వెళ్తున్న ఆటో బోల్తా పడటంతో ఒకరికి గాయాలయ్యాయి. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం డోర్నకల్‌లోని ఓ మద్యం దుకాణానికి చెందిన ఆటోలో మద్యం బాటిళ్లను పలు గ్రామాల్లో బెల్టు షాపులకు పంపిణీ చేసి డోర్నకల్‌కు వస్తుండగా సమ్మర్ స్టోరేజీ సమీపంలో ఆటో అదుపు తప్పి ప్రక్కనే ఉన్న కుంటలో బోల్తా కొట్టింది. ఆటో నుంచి డ్రైవర్ ప్రక్కకు దూకగా ఆటోలో ఉన్న ఉయ్యాలవాడకు చెందిన కర్నె బాబుకు గాయాలయ్యాయి. ఆటోలో కొన్ని మద్యం బాటిళ్లు పగిలాయి. క్షతగాత్రుడిని డోర్నకల్ సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి..

డోర్నకల్: స్థానిక రైల్వే ఫంక్షన్ హాలు ఎదురుగా శుక్రవారం ఎదురెదురుగా వస్తున్న కారు, ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వస్తున్న మహేష్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

మోదీ తీరుతో పేదలకు నష్టం

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి

మహబూబాబాద్: పీఎం మోదీ ఎల్ఐసీ, ఎస్‌బీఐల విషయంలో వ్యవహరిస్తున్న తీరుతో పేద, మధ్య తరగతి ప్రజలు నష్టపోవాల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి. పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నూనావత్‌రాధ, జిల్లా నాయకుడు డాక్టర్ భూక్య మురళీనాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తులకు మోదీ అనుకూలంగా ఉంటున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాజు, కౌన్సిలర్ భూక్య శ్రీను, నారాయణ, జమీల్, సురేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు మేలు

కేసముద్రం: కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు మేలు చేకూరిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు



మహబూబాబాద్: మాట్లాడుతున్న భరత్‌చందర్‌రెడ్డి

జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కోమటిపల్లి గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ముందుగా లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనావత్ రాధ, సొసైటీ వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి, విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. మహిళల హక్కుల కోసం పోరాడిన ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేను నేటి మహిళలు ఆదర్శంగా తీసుకొని పోరాడాలన్నారు. మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. - సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్: పూలమాల వేస్తున్న చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి



గూడూరు: సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ రూరల్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



మహబూబాబాద్ అర్బన్: నివాళులర్పిస్తున్న నాయకులు



కురవి: కొత్తూరులో..



కేసముద్రంలో..



చిన్నగూడూరు: నివాళులర్పిస్తున్న విద్యార్థులు

వందశాతం ఫలితాలు సాధించాలి



మాట్లాడుతున్న ఎంఈఓ పూల్‌చంద్

గార్ల: పదో తరగతిలో విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదువుకొని నూరుశాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఎంఈఓ బి. పూల్‌చంద్ అన్నారు. శుక్రవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయం హైస్కూల్లో జరిగిన పాఠశాల వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ బన్సీలాల్, ఎస్సై బానోత్ వెంకన్న, పాఠశాల కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, హెచ్ఎం సంజీవరెడ్డి, ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాస్, బాలరాజు పాల్గొన్నారు.

'పన్నుల భారం మోపడం సరికాదు'

మహబూబాబాద్: రోడ్ల ప్రక్కన గుమ్టీలు ఏర్పాటు చేసుకుని జీవనోపాధి పొందుతున్న చిరు వ్యాపారులకు పన్నుభారం మోపడం సరికాదని సీపీఐ పట్టణకార్యదర్శి పెరుగు కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో చిరు వ్యాపారులు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సరం గుమ్టీకిరూ. 1200 ఉంటే ఈ సంవత్సరం రూ.3500 అమాంతం పెంచడం దారుణమన్నారు.



వినతిపత్రం ఇస్తున్న కుమార్, చిరువ్యాపారులు

పెంచిన పన్నును వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. చిరువ్యాపారులు సురేష్, కౌసల్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ చేయాలి

తొర్రూరు: రైతులకు రుణమాఫీ చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దారు నాగేంద్రప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. అర్బన్ అధ్యక్షుడు పల్లె కుమార్, నాయకులు పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

దంతాలపల్లి: కేసీఆర్ హామీలను నెరవేర్చాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ శివానికి పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. మండల అధ్యక్షుడు శ్రీనువాస్, చందర్‌రెడ్డి పాల్గొన్నారు.

'కంటి వెలుగు' ప్రారంభం

మరిపెడ రూరల్: సీఎం కేసీఆర్ పాలన దేశానికి దిక్సూచి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ అన్నారు. మండలంలోని బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాలో రెండో విడతలో భాగంగా కంటివెలుగు శిబిరాన్ని మరిపెడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో చైర్మన్ నవీన్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీపీఓ, మరిపెడ ఎంపీడీఓ కేలోతు ధన్‌సింగ్, సర్పంచ్ నాతి కృష్ణ, ఎంపీటీసీ భూక్య జ్యోతి రామ్మూర్తినాయక్, మరిపెడ పీహెచ్‌సీ వైద్యుడు రవి పాల్గొన్నారు.

స్వయం పరిపాలన దినోత్సవం



మహబూబాబాద్ రూరల్: రెడ్యాలలో..



నెల్లికుదురు: స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో..



కేసముద్రం విలేజ్‌లో..



కురవి: తట్టుపల్లి పాఠశాలలో..

మహబూబాబాద్ రూరల్ / కేసముద్రం/ కురవి/ చిన్నగూడూరు/మరిపెడ /పెద్దవంగర/నెల్లికుదురు నెల్లికుదురు : ఆయా మండలాల్లోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.

సంక్షిప్త సమాచారం

హాస్టల్ వార్డెన్‌గా స్వామి

డోర్నకల్: స్థానిక గిరిజన హాస్టల్ వార్డెన్‌గా ఈసం స్వామి నియమితులయ్యారు. గతంలో గూడూరు ఎస్టీ హాస్టల్‌లో విధులు నిర్వహించిన స్వామి డోర్నకల్ గిరిజన హాస్టల్ వార్డెన్‌గా నియమితులు కావడంతో శుక్రవారం విధుల్లో చేరారు.

నేడు విద్యుత్ నిలిపివేత

నెహ్రూసెంటర్: సబ్‌స్టేషన్‌లో మరమ్మత్తులు కారణంగా నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ మహబూబాబాద్ టౌన్ ఏఈ మహేందర్ శుక్రవారం తెలిపారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

డోర్నకల్: కస్తూర్బా పాఠశాలలో బాలికల ఆరోగ్యం, ఆహారం, పారిశుద్ధ్యంపై పాఠశాల సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న సూచించారు. శుక్రవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రత్యేక అధికారి ఎస్‌కె మున్నీ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

కేసముద్రం: మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి జల్లె జయరాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవన్‌లో సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోత్ సునీత, అనిత, పద్మ, బుజ్జి పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

కురవి: విద్యార్థులు ఎస్సెస్సీలో మంచి ఫలితాలు సాధించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ాార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం స్వప్న, ఉపాధ్యాయులు ప్రభాకర్, బిక్షపతి, మంగీలాల్, వెంకన్న పాల్గొన్నారు.

వివాహ ధ్రువీకరణ పత్రం అందజేత

పెద్దవంగర: వివాహానికి ముందే గ్రామ పంచాయతీ కార్యాలయంలో రిజిస్ట్రేషన్లు నమోదు చేసుకుంటే వివాహ వేడుకలోనే వివాహ రిజిస్ట్రేషన్ పత్రం అందజేస్తామని ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని గంట్లకుంట గ్రామంలో వివాహం చేసుకుంటున్న ఓ వధూవరులకు పెళ్లి ధ్రువీకరణ పత్రాన్ని జీపీ కార్యదర్శి అశోక్ అందజేశాడు.

సీహెచ్‌సీని పరిశీలించిన వైద్య విద్యార్థులు



డోర్నకల్: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులు పరిశీలించారు. సీహెచ్‌సీ వైద్యాధికారి వేణుమాధవరావు సీపీఆర్ విధానం గురించి విద్యార్థులకు వివరించారు.

స్మార్ట్ టీవీ వితరణ

గార్ల: పీపుల్ ఫర్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గోపాలపురం హైస్కూల్‌కు రూ.30వేల విలువ గల స్మార్ట్ టీవీని శుక్రవారం వితరణ చేశారు.

నిరుపేదలకు వరం

గార్ల: సీఎంఆర్ఎఫ్ పథకం పేదలకు ఒక వరం లాంటిదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలపురంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్యా భారతి, జ్యోతి నర్సింహ, మోతీలాల్, నాగయ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలి

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ చెరుకు సుధాకర్ మీద ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలకు కోమటిరెడ్డి వెంక రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు చిత్తారి సోమన్న శుక్రవారం అన్నాడు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

కేసముద్రం: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ చాగంటి రమేష్ డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మండల కేంద్రానికి చేరుకుంది. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు అరుణ్‌కుమార్, బిర్రు యుగేందర్, అజిత్, రమేష్ పాల్గొన్నారు.

వృద్ధాప్యంలో తల్లిని వదిలేయడం సరికాదు

బయ్యారం: నవమాసాలు మోసి కనిపెంచిన అమ్మను అనాథలా రోడ్డున పడేయటం భావ్యం కాదని, అమ్మను సాకాలని కుమారులకు ఎస్సై రమాదేవి కౌన్సెలింగ్ నిర్వహించారు. కుమారులు బజారున పడేశారని మండలంలోని జగ్నాతండాకు చెందిన తల్లి ఇస్లావత్ జాంకీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం ఆమె కుమారులు శంకర్, భీమ్లాను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. వృద్ధాప్యంలో తల్లిని వదిలేయటం సరికాదని ఆమెను ఇంటికి తీసుకెళ్లాని లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

కురవి: మండలంలోని రాజోలు శివారు బాలు తండాలో డెస్టినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 52 మంది వితంతువులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భూక్య నెహ్రూ నాయక్, ఫౌండేషన్ నిర్వాహకులు కిషన్‌లాల్ రాజ్‌పుత్, అరుణారాజ్‌పుత్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

గూడూరు: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ప్రతీ ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటారని వైద్యురాలు రజిత అన్నారు. మండలంలోని మచ్చర్ల గ్రామంలో శుక్రవారం గూడూరు హోమియో శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత హోమియో వైద్యశిబిరాన్ని సర్పంచ్ పూనెం మణిచందన ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అన్సర్, ఇందుమతి, పద్మ, మనోహర్, శైలజ, సంజీవరావు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

తొర్రూరు రూరల్: గ్రామీణ ప్రాంతాలకు చెందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే ఆ కుటుంబం ఎంతో సంతోషంగా ఉంటుందని జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అరిపిరాలలో మైరాడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ మహిళ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, ఉప సర్పంచ్ పసులాద్రి వెంకన్న బ్యాంక్ మేనేజర్ సునీత, సీసీ రేణుక, సంస్థ ప్రతినిధులు శ్రీనివాస్‌రావు, శ్రీధర్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ వేడుకలు

డోర్నకల్: మండల కేంద్రంలో శుక్రవారం ఐకేపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులను ఐకేపీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కమల, ఎంపీడీఓ అపర్ణ, ఐకేపీ ఏపీఎం శంకర్‌నాయక్, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కేజీబీవీ ఎస్ఓపై చర్య తీసుకోవాలి



మహబూబాబాద్ అర్బన్: జిల్లా కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినుల పట్ల బాధ్యతారాహితంగా వ్యవహరించిన కేజీబీవీ ఎస్ఓ, ఏఎన్ఎంలపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం మానుకోట జిల్లా కోఆర్డినేటర్ మాలోతు సురేష్ బాబు అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో విద్యాశాఖ అధికారులకు శుక్రవారం ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ.. దాదాపు 70 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శరత్ నాయక్, రాజేందర్ పటేల్ పాల్గొన్నారు.